మార్చి 30న రన్ ఫర్ జీసస్

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 24: ప్రతి ఏడాది ఈస్టర్ పండుగ సందర్భంగా నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని మార్చి 30న నిర్వహిస్తున్నట్లు క్రిస్టియన్ ఫోరం ఫౌండర్ బద్రర్ దేవ ప్రియం పుల్లా తెలిపారు. శనివారం ఈడెన్ స్క్వేర్ బిల్డింగ్ వద్ద రన్ ఫర్ జీసస్ సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. ఎల్బీ స్టేడియంలో జరిగే ప్రార్థన సభకు అన్ని క్రైస్తవ సంఘాలతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, హాజరు కానున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు, డాక్టర్ ఎడ్వర్డ్ శ్యాముల్, పాస్టర్ అంతయ్య, జోయల్, గోడి శేఖర్, పిలిఫ్, ఇజ్రాయేల్, అనిల్, జెరుసలేం మత్తయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలతో పేదలకు మేలు

■ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న తలసాని

కంటి పరీక్షలు చేయించుకుంటున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్ ఫిబ్రవరి 24: ఉచిత వైద్యశిబిరాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ప్రింటర్స్ డే (జోహాన్స్ గుటెన్ బర్గ్ 518వ జయంతి) సందర్భంగా శనివారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని కళాసీగూడలో కమ్యూనిటీహాల్‌లో మక్తా ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం తలసాని మాట్లాడుతూ.. పేదలు అధికంగా నివసించే బస్తీల్లో ఇలాంటి శిబిరాలను మరిన్ని చేయాలని సూచించారు. ఈ క్రమంలో తలసాని కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. 2010 నుంచి ప్రతి సంవత్సరం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జలంధర్‌గౌడ్ తెలిపారు. పేదలకు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించినట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, నాయకులు ఆంజనేయులు, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజయసంకల్ప యాత్ర వివరాలను వెల్లడిస్తున్న బీజేపీ నాయకులు

26న సనత్‌నగర్‌లో 'విజయ సంకల్ప యాత్ర'

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 24: కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజల వద్దకు వెళ్లడానికి 'విజయ సంకల్ప యాత్ర'ను ఈ నెల 26న సనత్‌నగర్ నియోజకవర్గంలో ప్రారంభిస్తున్నామని బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు బి.శ్యామ్ సుందర్‌గౌడ్ అన్నారు. శనివారం పద్మారావు నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సారథ్యంలో పద్మారావునగర్ నుంచి మొదలై బన్సీలాల్‌పేట్, రాణిగంజ్, మోండామార్కెట్, సింధికాలనీ, పాటిగడ్డ, బేగంపేట్, అమీర్‌పేట్, సనత్‌నగర్ వరకు కొనసాగుతుందన్నారు. మోండామార్కెట్‌లోని సోలాపూర్ స్వీట్‌హౌస్, అమీర్‌పేట్‌లోని సత్యం థియేటర్ వద్ద రెండు కార్నర్ మీటింగ్‌లను నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో బీజేపీ నాయకులు ఎం.సారంగపాణి, టి.రాజశేఖర్‌రెడ్డి, పి.రవీందర్, హరినాథ్, చంద్రశేఖర్, ఎస్.రాజు, జి.స్పందన, కె.హరి, కె.కృష్ణ, అమర్నాథ్, రమేశ్, బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు ఉమేశ్ పాల్గొన్నారు.

లాస్యనందిత కుటుంబసభ్యులను ఓదార్చుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

లాస్యనందిత కుటుంబానికి పరామర్శ

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. శనివారం కార్ఖానలోని లాస్య కుటుంబ సభ్యులను నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించి ఓదార్చారు. చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజాసేవ చేస్తానని అనుకున్న సమయానికి విధి ఇలా వెంబడించిదని మాజీ మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. బీఆర్ఎస్ పార్టీ తరుపున, తన తరుపున ఎల్లప్పుడు లాస్య కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

– కంటోన్మెంట్, ఫిబ్రవరి 24

బలహీనవర్గాల అభ్యున్నతికి ఈశ్వరీబాయి కృషి

■ మాజీ మంత్రి గీతారెడ్డి

సికింద్రాబాద్ లోని సెయింట్ జాన్స్ చర్చి ఎదురుగా ఉన్న ఈశ్వరీ బాయి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గీతారెడ్డి, దళిత సంఘాల నాయకులు

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 24: దళితులు, అణగారినవర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయురాలు ఈశ్వరీబాయి అని మాజీ మంత్రి జే గీతారెడ్డి అన్నారు. శనివారం ఈశ్వరీబాయి వర్ధంతిని పురస్కరించుకొని సికింద్రాబాద్‌లోని సెయింట్ జాన్స్ చర్చి ఎదురుగా ఉన్న ఈశ్వరీబాయి విగ్రహానికి దళిత సంఘాల నాయకులతో కలిసి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గీతారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల హక్కుల కోసం ఈశ్వరీబాయి రాజీలేని పోరాటం చేశారని అన్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. ఆమె అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడువాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రాంచంద్రారెడ్డి, మేఘనారెడ్డి, నాయకులు డాక్టర్ మంచాల లింగస్వామి, దయానంద్, బాల కృష్ణ, మహేశ్వర్‌రాజు, మహేశ్, ఉమేశ్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీఎఫ్ రాష్ట్ర కమిటీ నియామకం

దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు కల్పించాలని బ్రదర్ డానియెల్ పొలివెట్టా అన్నారు. శనివారం సికింద్రాబాద్ సిఖ్‌విలేజ్‌లోని బిషప్‌హౌస్‌లో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెల్లోషిప్(ఏఐసీఎఫ్) నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. డానియెల్ మాట్లాడుతూ.. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ప్రతిఒక్కరూ ఖండించాలన్నారు. అనంతరం ఏఐసీఎఫ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడిగా బ్రదర్ టీడీఎస్ మణి, జనరల్ సెక్రటరీగా సిస్టర్ వనిత అలెగ్జాండర్, ట్రెజరర్‌గా బిషప్ యేసుదాసు, జాయింట్ సెక్రటరీగా రెవరెండ్ సదానందం, అర్గనైజింగ్ సెక్రటరీలుగా ప్రదీప్, రామనాథ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. – కంటోన్మెంట్, ఫిబ్రవరి 24

దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కార్పొరేటర్ హేమ

లాస్య కుటుంబానికి కార్పొరేటర్ పరామర్శ

సికింద్రాబాద్, ఫిబ్రవరి 24: యువ ఎమ్మెల్యే లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ అన్నారు. కార్ఖానలోని గృహలక్ష్మీకాలనీలో లాస్య కుటుంబసభ్యులను శనివారం కార్పొరేటర్ హేమ పరామర్శించారు. కార్పొరేటర్ హేమ మాట్లాడుతూ.. యువ ఎమ్మెల్యే లాస్యనందిత మరణం తనను ఎంతో కలచివేసిందని అన్నారు.

అన్నదానం నిర్వహించిన శ్రీగణేశ్

పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం కంటోన్మెంట్‌లోని పలు ప్రాంతాల్లో పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఆరో వార్డులోని తాడ్‌బండ్ తవాయ్‌పురలోని భవాని లింగేశ్వరస్వామి ఆలయంలో బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీగణేశ్ పూజలు నిర్వహించి, అన్నదానం నిర్వహించారు. శివారెడ్డి, టింకు, సంజయ్, మధు, ప్రవీణ్, చిన్నతో పాటు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. – కంటోన్మెంట్, ఫిబ్రవరి 24



డ్రై ఫ్రూట్స్ అలంకరణలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారు

డ్రై ఫ్రూట్స్ అలంకరణలో మహంకాళి అమ్మవారు

బేగంపేట్, ఫిబ్రవరి 24: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలోని అమ్మవారిని డ్రైఫ్రూట్స్ ప్రత్యేకంగా అలంకరించారు. ఐదురోజుల పాటు కొనసాగిన కోటి కుంకుమార్చన పూజలు శనివారంతో ముగిశాయి. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించారు. పూజా కార్యక్రమాలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్య హాజరై అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించారు. ఆమెతో పాటు రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ

నిబంధనల ప్రకారమే పదోన్నతులు

ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 24: ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతులు నిబంధనల ప్రకారమే జరిగాయని వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ తెలిపారు. పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయంటూ పలు దినపత్రికల్లో వస్తున్న వార్తలు నిరాధారమైనవని స్పష్టం చేశారు. జీవోలను అనుసరించి, యూజీసీ నిబంధనలను పాటించామని తేల్చి చెప్పారు.

ఓయూ పరిపాలనా భవనంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయంటూ కొద్దిమంది రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. ఏమైనా అనుమానాలుంటే యూజీసీ నిబంధనలను పరిశీలించుకోవాలని సూచించారు. తప్పుడు సమాచారం వ్యాప్తి జరిగి ఓయూ ప్రతిష్టకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యూజీసీ కేర్ లిస్ట్, స్కోపస్, పీర్ రివ్యూడ్ అనేవి ఆప్షన్లుగా ఉన్నప్పటికీ, వాటిపేరుతో తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు. 2019 సెప్టెంబర్ 16న యూజీసీ విడుదల చేసిన పబ్లిక్ నోటీస్ ద్వారా యూజీసీ కేర్ లిస్ట్ నిబంధనలను సవరించామని పేర్కొన్నారని వివరించారు. పరిశోధనా పత్రాల సంఖ్య కన్నా నాణ్యమైన పరిశోధనా పత్రాలను సెలక్షన్ కమిటీ పరిగణనలోకి తీసుకోవాలని యూజీసీ పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. నోటిఫికేషన్ ప్రకారం ఆయా విభాగాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ నామినేట్ చేసిన ఇతర విశ్వవిద్యాలయాల సబ్జెక్టు నిపుణుల జాబితాను వర్సిటీకి అందిస్తారని, ఈసీ ఆమోదం పొందిన తరువాత అదే జాబితాలోని నిపుణులు పదోన్నతుల ప్రక్రియలో పాల్గొంటారని వివరించారు.

నిపుణుల నివేదిక ఆధారంగానే అభ్యర్థులను ఇంటర్వ్యూలకు పిలుస్తారని, ఇంటర్వ్యూలో వీసీ చైర్మన్‌గా, గవర్నర్ నామినీ సభ్యుడిగా, ఆయా విభాగాల డీన్లు, విభాగం హెడ్, సోషల్ రిప్రజెంటేటివ్, నిపుణులు భాగస్వాములుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో యూజీసీ ఎఫైర్స్ డీన్ ప్రొఫెసర్ మల్లేశం, ఓఎస్డీ ప్రొఫెసర్ రెడ్యానాయక్, స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ ప్రొఫెసర్ రాజేందర్‌నాయక్, పీఆర్‌వో ప్రొఫెసర్ ప్యాట్రిక్, ఏపీఆర్‌వో రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు ప్లకార్డులతో అవగాహన కల్పిస్తున్న చిలకలగూడ ట్రాఫిక్ పోలీసులు

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై స్పెషల్ డ్రైవ్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 24: చిలకలగూడ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆలుగడ్డబావి చౌరస్తాలో ట్రిపుల్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్‌తో పాటు ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్లకార్డులతో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్, సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఉల్లంఘనలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నిబంధలు పాటి స్తూ భద్రంగా తమ ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు.

ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా రాజు

ఎనుగంటి రాజు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 24: బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు ఎనుగంటి రాజు నేత నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు సరైన విద్య, వైద్యం, ఉపాధి కల్పన కోసం పోరాటం చేస్తామని చెప్పారు. బీసీలకు ఆర్థిక, సామాజిక, విద్య, రాజకీయ రంగాల్లో సరైన అవకాశాలు వచ్చినపుడే ఆ వర్గానికి న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఆయనను పలువురు విద్యార్థి నాయకులు అభినందించారు.

సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతులపై విచారణ జరిపించాలి

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 24: ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతులపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా సీనియర్ ఐఏఎస్ అధికారిచేత విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య డిమాండ్ చేశారు. పదోన్నతులపై వివరణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఉద్దేశపూర్వకంగానే వీసీ హాజరుకాలేదని ఆరోపించారు. పదోన్నతుల అక్రమాలపై రిజిస్ట్రార్ వెల్లడించిన వివరాలు పూర్తిగా హేతు విరుద్ధంగా ఉన్నాయని మండిపడ్డారు. యూజీసీ నిబంధనలు ఉన్నత విద్యామండలి చైర్మన్, ఓయూ వీసీ, వివిధ విభాగాల అధిపతులకు వర్తించవా అని ప్రశ్నించారు. సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతి పొందాలంటే యూజీసీ నిబంధనల ప్రకారం కేర్‌లిస్ట్, స్కోపస్, వెబ్ ఆఫ్ సైన్స్, హెచ్ ఇండెక్స్‌లో పది పరిశోధనా పత్రాలు, ఆయన పర్యవేక్షణలో ఇద్దరు పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలని చెప్పారు. కానీ కొంతమంది ఈ అర్హతలు లేనప్పటికీ సీనియర్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి పూర్తి విచారణ జరిపించాలని కోరారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వీసీ నియామకాల్లో వారిని పరిగణనలోకి తీసుకోకూడదని డిమాండ్ చేశారు.

భక్తి ఉద్యమాన్ని ప్రజ్వలింపజేసిన సంత్ రవిదాస్

సంత్ రవిదాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 24: మానవత్వమే కేంద్రంగా భక్తి ఉద్యమాన్ని ఉత్తర భారతదేశంలో వారణాసి కేంద్రంగా ప్రజ్వలింపజేసిన మహానుభావుడు గురు సంత్ రవిదాస్ మహరాజ్ అని పలు విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. రవిదాస్ 647వ జయంతిని ఉస్మానియా యూనివర్సిటీలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో రవిదాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బుద్ధుడి తరువాత దేశంలో సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు సంత్ రవిదాస్ అని అన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్మించారన్నారు. అంతేగాకుండా స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం విలువలతో ముందుకు సాగారని కొనియాడారు. చర్మకార కుటుంబంలో జన్మించిన ఆయన అన్నివర్గాలను చేరదీసి, అణగారిన వర్గాలకు మానవీయ విలువలను బోధించిన భక్తి ఉద్యమకారుడిగా, మీరాబాయి, కబీర్‌దాస్‌లకు ఆదర్శప్రాయుడిగా నిలిచాడని కీర్తించారు. తెలంగాణ ప్రభుత్వం సంత్ రవిదాస్ జన్మదినాన్ని అధికారికంగా నిర్వహించి, సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు తాళ్ళ అజయ్, జోగు నరేందర్, పల్లెర్ల సుధాకర్, వలిగొండ నర్సింహ సుమంత్, వంశీధర్, నాగరాజు, కృష్ణ, నగేశ్, చంద్రశేఖర్, ఉదయ్, మనోజ్, ప్రసాద్, రాజు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూ అంతర్ కళాశాలల సాంస్కృతిక పోటీలు వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 24: ఉస్మానియా యూనివర్సిటీ అంతర్ కళాశాలల సాంస్కృతిక పోటీ లు 2023-24ను వాయిదా వేసినట్లు అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్నట్లు గతం లో ప్రకటించినప్పటికీ వాటిని వాయి దా వేసినట్లు చెప్పారు. పోటీలను తిరిగి ఏప్రిల్ 3, 4 తేదీల్లో నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు దరఖాస్తులను వచ్చే నెల 2 వరకు స్వీకరిస్తామని స్పష్టం చేశారు.

అన్నదానం

కంటోన్మెంట్ ఏడో వార్డు లాల్‌బజార్‌లోని మహంకాళి అమ్మవారి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా శనివారం భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, మధు, నిరంజన్, ప్రవీణ్‌గౌడ్, రాజేందర్‌సింగ్, అశోక్, సుధాకర్, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు. – బొల్లారం, ఫిబ్రవరి 24

విద్యుత్ సమస్యలపై తక్షణం స్పందించాలి

విద్యుత్ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ రవికుమార్

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 24: ప్రజల నుంచి వచ్చే విద్యుత్ సమస్యలు, ఫోన్ కాల్స్‌పై తక్షణమే స్పందించాలని టీఎస్‌పీడీసీఎల్ సికింద్రాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ రవికుమార్ అన్నారు. బోయిగూడలోని ప్యారడైజ్ డివిజన్ కార్యాలయంలో శనివారం జరిగిన విద్యుత్ అధికారులు, సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు.

వేసవి కాలం దృష్ట్యా డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టివిక్రమార్క, విద్యుత్ శాఖ సీఎండీ ముషారఫ్ అలీ ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేశామన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో అలక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. లోవోల్టేజీ సమస్యలు రాకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, కొత్త లైన్లను వేయడానికి ప్రణాళికను రూపొందించాలని కోరారు. ప్యారడైజ్ డివిజన్ పరిధిలో 5.20 లక్షల మంది వినియోగదారులు ఉన్నారని, వారికి నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా అందించేందుకు గాను 32 సబ్ స్టేషన్‌లు, 7860 ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్యారడైజ్ డివిజన్ ఇంజినీర్ శ్రీధర్ ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏడీఈలు శివ దుర్గాప్రసాద్, మహేశ్‌కుమార్, చంద్రశేఖర్, విజయ్ కుమార్, సురేశ్, తొమ్మిది సెక్షన్ల లైన్‌మెన్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఇండియన్ జెమ్ అచీవర్ అవార్డ్స్

ఉర్రూతలూగించిన ఫ్యాషన్ షో

కంటోన్మెంట్, ఫిబ్రవరి 24: కంటోన్మెంట్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో శనివారం వరల్డ్ ఇంటర్నేషనల్ ఇండియా బ్యూటీ పేజెంట్, ఇండియన్ జెమ్ అచీవర్ అవార్డుల కార్యక్రమం సందడిగా సాగింది. యష్ ఇంటర్నేషనల్ ఫ్యాషన్ వీక్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఫ్యాషన్ షో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మిస్, మిస్టర్, మిస్టర్స్, టీన్, ప్రిన్స్, అండ్ ప్రిన్సెస్ విభాగాల్లో జరిగిన ఫ్యాషన్ షోలో పిల్లలతో పాటు యువత అదిరేటి డ్రెస్సులు వేసి, ర్యాంప్‌పై క్యాట్ వాక్ చేసి ఆకట్టుకున్నారు. ఆయా విభాగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి నిర్వాహకులు డాక్టర్ యశ్ రాము అవార్డులతో పాటు బహుమతులను అందజేశారు. బుల్లితెర నటి జయశ్రీ ఎస్ రాజ్, ఫ్యాషన్ కొరియోగ్రాఫర్ మోనికా, షాలిజా సూరి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

PUBLIC NOTICE

General Public are hereby informed that one of my clients, is intending to purchase the entire property comprising of the house on Plot No.28, admeasuring 422 sq.yds in Survey No.157/5, Indraprastha, State Bank of India Colony, Thokatta village, Secunderabad Cantonment, presently belonging to Smt. Taqiya Sadeq, who inturn purchased the said plot from State Bank of India Staff Co-operative House Building Society Ltd., a co-operative housing society. It is stated by the owner of the aforesaid property Smt. Taqiya Sadeq, that she had availed loan from State Bank of India, Shamsheergunj Branch, Hyderabad and that the original document of the said property in the name of Smt. Taqiya Sadeq, i.e, Transfer Deed bearing Document No.629/2000 duly registered before the Office of the Sub-Registrar, Bowenpalli has either been lost or misplaced by the said Bank, whilst the same was in the custody of the said Bank. A letter was also handed over by the said Bank to the effect that the original document was either lost or misplaced with an undertaking that the original of the said document, if traced, would be handed over to Smt. Taqiya Sadeq.

Smt. Taqiya Sadeq has offered to sell and convey the entire aforesaid property to my client, who has agreed to purchase the same and also paid considerable amount as advance sale consideration to the said Smt. Taqiya Sadeq. General Public are hereby informed that any person/s, or institution/s having any claims of any nature in respect of the said property or any objections of any manner for the said proposed transaction, may be intimated to the undersigned in writing along with all the relevant documents, within 7 days from the date of the publication of this notice, failing which my client will pay the balance sale consideration and shall proceed with the transaction by getting the sale deed executed and registered in his favour. Any claims/objections thereafter shall not be entertained and shall be deemed to have been waived.

Sd/- B.SAIRAMKRISHNA, Advocate,
No.9, Second Floor, Srinath Commercial complex, S.D.Road, Secunderabad.
Mobile No.9849330409
Secunderabad, Dt.24.02.2024.